క్లుప్తంగా

నేడు పీఏసీఎస్ సర్వసభ్య సమావేశం

అడ్డగూడూరు : మండల పరిధిలోని పీఏసీఎస్ సర్వసభ్య సమావేశాన్ని సోమవారం నిర్వహించనున్నట్లు పీఏసీఎస్ సీఈఓ వెంకటేశ్వర్లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి పీఏసీఎస్ సభ్యులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

2న రైతు సేవా సహకార సంఘం సర్వసభ్య సమావేశం

మోత్కూరు : మోత్కూరు నాగార్జున రైతు సేవా సహకార సంఘం ప్రత్యేక సర్వసభ్య సమావేశం ఈ నెల 2న సంఘ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ఆ సంఘం అధ్యక్షుడు పేలపూడి వెంకటేశ్వర్లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు బంధు పథకంపై రైతుల అభిప్రాయాలు, సూచనలు, సలహాలను సేకరించడం, చర్చించడం జరుగుతుందన్నారు. పెద్ద ఎత్తున సంఘం సభ్యులు, రైతులు హాజరు కావాలని కోరారు.

క్రీడాకారుల అభివృద్ధికి కృషి

యాదగిరిగుట్ట రూరల్ (ఆలేరు రూరల్): క్రీడాకారుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. ఆలేరు పట్టణంలోని ఫ్రెండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఫిజికల్ డైరెక్టర్‌గా పదోన్నతి పొందిన పూల నాగయ్యకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీలు గంధమల్ల అశోక్, చీర శ్రీశైలం, జనగాం ఉపేందర్ రెడ్డి, మంద సోమరాజు, తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ పనుల పరిశీలన

భువనగిరి రూరల్ : మండలంలోని అనంతారం గ్రామంలో ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు సామల వెంకటేశ్, మండల ప్రజా పరిషత్ నిధులతో నిర్మిస్తున్న పాఠశాల భవన నిర్మాణ పనులను ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.12 లక్షల వ్యయంతో నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు. ఆయన వెంటన పలువురు నాయకులు తదితరులు ఉన్నారు.

ర్యాకల శ్రీనివాస్‌కు సన్మానం



ర్యాకల శ్రీనును సన్మానిస్తున్న గొరిగి నర్సింహ

భువనగిరి రూరల్ : మండలంలోని తాజ్‌పూర్ గ్రామానికి చెందిన ర్యాకల శ్రీనివాస్‌ను ఆదివారం కేవైసీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గొరిగి నర్సింహ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రీవైష్ణవి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మదిరే మల్లేశం, కొడె రమేష్, కొడె ప్రభాకర్, పాండు, బాతిక అశోక్, సిలివేరు మధు, రాచమల్ల సందీప్, మాకోలు శివ, కిరణ్, శ్రీరాం శరత్, అంజి, కొండల్, భిక్షపతి పాల్గొన్నారు.

మొక్కలు నాటాలి



మొక్కలు నాటుతున్న బీజేపీ నాయకులు

వలిగొండ : ప్రతిఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని బీజేపీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ ఏలే చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం మన్ కీ బాత్ కార్యక్రమంలో భాగంగా ఆయన మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బోళ్ల సుదర్శన్, రాచకొండ కృష్ణ, దంతూరి సత్తయ్య, బచ్చు శ్రీనివాస్, దోగిపర్తి సంతోష్, దయ్యాల వెంకటేష్, మందుల నాగరాజు, మైసోల్ల మత్స్యగిరి, నరేష్,రేగూరి అమరేందర్, రంజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక



హనీఫ్ మెమన్

భువనగిరి: భువనగిరి రోటరీ క్లబ్ సెంట్రల్ కమిటీ సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా హనీఫ్ మెమన్, కార్యదర్శిగా సుమంత్‌రెడ్డి, కోశాధికారిగా గుమ్మల మల్లేశం, ఉపాధ్యక్షుడిగా బుస్సా రమేష్, కార్యవర్గ సభ్యులుగా కొండల్ రెడ్డి, జలంధర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, అనిల్‌కుమార్‌రెడ్డి, శ్రీనివాస్ ఎన్నికయ్యారు.

సీపీఎంలో చేరిక



యాదిరెడ్డికి కండువా కప్పుతున్న జహంగీర్

మోత్కూరు : మండలంలోని ముశిపట్ల గ్రామానికి చెందిన సీపీఐ సీనియర్ నాయకుడు, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు పైళ్ల యాదిరెడ్డి ఆ పార్టీకి రా జీనామా చేసి ఆదివారం సీపీఎం జిల్లా కార్యదర్శి ఎం.డీ.జహంగీర్ సమక్షంలో సీపీఎంలో చేరారు. ఈ సందర్భంగా ఆయనకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ, భట్టుపల్లి అనురాధ, కార్యదర్శి వర్గ సభ్యుడు కల్లూరి మల్లేషం, మాటూరి బాలరాజు, దాసరి పాండు, జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి, గుండు వెంకటనర్సు తదితరులు పాల్గొన్నారు.

ప్రశ్నార్థకంగా ‘మన ఊరు- మన బడి’



గౌరాయపల్లిలో అసంపూర్తిగా అదనపు తరగతి గదులు

- సకాలంలో బిల్లులు రాక ఎక్కడికక్కడే నిలిచిన మన ఊరు – బడి పనులు
- బిల్లుల కోసం కాంట్రాక్టర్ల ఎదురుచూపులు
- నిధుల విడుదలపై ఎలాంటి నిర్ణయం తీసుకోని కాంగ్రెస్ ప్రభుత్వం

యాదగిరిగుట్ట రూరల్: ప్రభుత్వ పాఠశాలల్లో సమూల మార్పులు తీసుకొచ్చేందుకు గత ప్రభుత్వం మన ఊరు–మన బడి కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ప్రస్తుతం ఈ పథకం కింద చేపట్టిన పనులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. ‘మన ఊరు–మన బడి’లో భాగంగా మండలంలోని 46 పాఠశాలలకు గాను 16 పాఠశాలలను ఎంపిక చేశారు. ఎంపికైన పాఠశాలల్లో పనులు ప్రారంభించారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మన ఊరు–మన బడి కార్యక్రమ పనుల కొనసాగింపుపై ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడంతో సందిగ్ధం నెలకొంది. ఇదిలా ఉండగా కాంగ్రెస్ ప్రభుత్వం అమ్మ ఆదర్శ కమిటీల ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల ల్లో పలు అభివృద్ధి పనులు చేపడుతున్నారు. కానీ గతంలో మన ఊరు- మన బడి కింద చేపట్టి అసంపూర్తిగా మిగిలిన పనుల పూర్తి చేయడంపై ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడంతో మన ఊరు – మన బడి కింది చేపట్టిన పనుల పూర్తి ప్రశ్నార్థకంగా మారింది.

మండలంలో ఇలా..

మన ఊరు – మన బడి క్రింద మండలంలో 46 పాఠశాలలకు 16 పాఠశాలలను ఎంపిక చేశారు. ఇందులో దాతర్‌పల్లి, గౌరాయపల్లి, కొత్త గుండ్లపల్లి, యాదగిరిగుట్ట, మల్లాపురం, మాసాయిపేట, యాదగిరిపల్లి, వంగపల్లి, సైదాపురం గ్రామాల్లోని ఇందులో ఎంపీపీఎస్ పాఠశాలలు, చిన్నకందుకూరు, దాతర్‌పల్లి, గౌరాయపల్లి, మల్లాపురం, మాసాయిపేట, యాదగిరిపల్లి, వంగపల్లి గ్రామాల్లో జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలను ఎంపిక చేశారు. అన్ని పాఠశాలలకు కల్పి అప్పటి ప్రభుత్వం రూ. 3,98, 27,258 నిధులను కేటాయించింది. ఈ నిధులతో పాఠశాలలో అదనపు తరగతి గదులు, డైనింగ్ హాల్‌లు, గదుల మరమ్మతులు, టాయిలెట్స్, ప్రహారీల, వంటగదుల నిర్మాణం చేపట్టాల్సింది ఉంది. అయితే సైదాపురం గ్రామంలోని అప్పర్ ప్రైమరీ, మాసాయిపేట ఎంపీపీఎస్ పాఠశాల్లో మాత్రమే పనులు పూర్తయ్యాయి. మిగిలిన అన్ని పాఠశాలల్లో పనులు అసంపూర్తిగానే మిగిలిపోయాయి.

బిల్లుల కోసం ఎదురుచూపులు

మన ఊరు–మన బడి లో భాగంగా మండలంలో ఇప్పటివరకు చేసిన పనులకు సంబంధించి బిల్లులు రాకపోవడంతో సదరు కాంట్రాక్టర్లు బిల్లుల కోసం ఎదరు చూస్తున్నారు. అప్పులు తీసుకొచ్చి పనులు చేసినప్పటికీ తమకు ఇంకా బిల్లులు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అసంపూర్తిగా నిలిచిన మన ఊరు – మన బడి పనులను పూర్తి చేయించాలని పలువురు కోరుతున్నారు.

నిలిచిన పనులను పూర్తిచేయాలి



ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మౌలిక సదుపాయాలను కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయి. మన ఊరు –మన బడి కింద గత ప్రభుత్వం చేపట్టిన నిర్మాణాలు అసంపూర్తిగా వదిలేశారు. అసంపూర్తిగా ఉన్న పనులను వెంటనే పూర్తి చేసే విధంగా ప్రభుత్వం చర్య తీసుకో వాలి. నిధులను అనవసరంగా దుర్వి ని యో గం చేయకుండా విద్యార్థుల భవిష్యత్‌కు ఉపయోగపడే విధంగా చూడాలని కోరుతున్నాం.

–బేజాడి కుమార్, యాదగిరిగుట్ట

ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉంది

ప్రభుత్వ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రస్తుతం మండలంలో అమ్మ ఆదర్శ కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి. గత ప్రభుత్వంలో చేపట్టిన మన ఊరు – మన బడి కార్యక్రమంలో నిలిచిన పనులపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

– కృష్ణ, ఎంఈఓ, యాదగిరిగుట్ట

గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి

- జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి



భూదాన్‌పోచంపల్లి : అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న జెడ్పీ చైర్మన్ సందీప్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి : గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి అన్నారు. జెడ్పీ నిధులో మండలంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు ఆదివారం ఆయన శంకు స్థాపన చేశారు. దంతూర్‌గ్రామంలో గౌడ సంఘం ప్రహరీ, కనుముకులలో శ్మశాన వాటిక, యువజన సంఘం ప్రహరి, దేశ్‌ముఖి గ్రామంలో ప్రాథమిక పాఠశాల అదనపు తరగతి గదులు, దోతిగూడెంలో బీసీ సంఘం భవన నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి, జెడ్పీటీసీ కోట పుష్పలత మల్లారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరమ్ మండల అధ్యక్షురాలు బత్తుల మాధవిశ్రీశైలంగౌడ్, ఎంపీడీఓ భాస్కర్, ఎంపీఓ మాజిద్, ప్రత్యేకాధికారిణి స్వప్న, ఎంపీటీసీ చిల్లర జంగయ్య, మాజీ మార్కెట్‌కమిటీ డైరెక్టర్ ముత్యాల మహిపాల్‌రెడ్డి, మేకల దేవేందర్‌రెడ్డి, మాజీ సర్పంచులు దుర్గం స్వప్న నరేశ్, కోట అంజిరెడ్డి, పగిళ్ల స్వప్న రాంరెడ్డి, గుండాల రాజారాం, సిద్దగోని లింగస్వామి, సిద్దగోని అంజయ్య, ఉడుతల బాలరాజు, కన్నెమోని కుమార్, శ్రీశైలం, ఉపేందర్‌రెడ్డి, జక్కలి లింగస్వామి పాల్గొన్నారు.

బొమ్మలరామారం(తుర్కపల్లి) : తుర్కపల్లి మండలంలోని ధర్మారం, మాధాపూర్ గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు జెడ్పీ చైర్మన్ సందీప్ రెడ్డి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ బిక్కు నాయక్, ఎంపీపీ భూక్యా సుశీల, పీఏసీఎస్ చైర్మెన్ నర్సింహ రెడ్డి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ధర్నాను జయప్రదం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న మాటూరు బాలరాజు గౌడ్

మోత్కూరు : ప్రభుత్వం ప్రకటించిన 14 రకాల పంటలకు ఉత్పత్తి ఖర్చుకు 50 శాతం కలిపి నిర్ణయించాలని డిమాండ్ చేస్తూ తహసీల్దార్ కార్యాలయాల వద్ద నిర్వహించనున్న ధర్నాను జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాటూరు బాలరాజు గౌడ్ పిలుపునిచ్చారు. ఆదివారం మోత్కూరు పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో రైతు సంఘం మండల కమిటీ సమావేశాన్ని పసునూరు చంద్రారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన ఎంఎస్‌పీ (కనీస మద్దతు ధర) లోపభూయిష్టంగా ఉన్నాయని విమర్శించారు. స్వామినాథన్ సిఫార్సుల ప్రకారం ఉత్పత్తి ధరకు అదనంగా 50 శాతం కలిపి ధరలు నిర్ణయించాలన్నారు. పంట మద్దతు ధరలను సవరించి ప్రకటించాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, రైతు సంఘం జిల్లా నాయకులు పైళ్ల యాదిరెడ్డి, పసునూరు చంద్రారెడ్డి, పాటి శ్రీనివాస్‌రెడ్డి, పైళ్ల రాంరెడ్డి, మెతుకు అంజయ్య, పిట్టల చంద్రయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వవిద్యార్థులు

వలిగొండ : మండలంలోని టేకుల సోమారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1988 – 89బ్యాచ్ పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం పాఠశాలలో మంచి నీటి వాటర్ ఫిల్టర్ మరమ్మతులకు రూ. 25 వేల ఆర్థికసాయం అందజేశారు. అనంతరం ఆనాటి ఉపాధ్యాయులను శాలువాలు, పూలమాలలతో సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు రంగయ్య, ప్రవీణ్ కుమార్, అశోక్ రావు,సంజీవరాణి, అల్లి షరీఫ్, లక్ష్మణ చారి, రాములు, కృష్ణ, యాదిరెడ్డి, రోషాలు, స్వామి,రామ హరి,జంగారెడ్డి, భాగవంత, శ్రీనివాస్, వెంకటేష్ పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయసాధనకు కృషిచేయాలి

- ఎమ్మెల్యే వేముల వీరేశం



అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

రామన్నపేట : అంబేద్కర్ ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మండలంలోని బోగారం గ్రామంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆదివారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల లు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం సబ్బండ వర్గాల హక్కులను రక్షిస్తుందన్నారు. డాక్టర్ బీఆర్.అంబేద్కర్ రాజ్యాంగంలో చిన్న రాష్ట్రాల ఏర్పాటు ఆవశ్యకతను పొందు పరచడంతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ జెల్ల మార్కెండేయులు, ఎంపీటీసీ గోగు పద్మాసత్తయ్య, విగ్రహదాత కూనూరు సాయికుమార్, మాజీ ప్రజాప్రతినిధులు గంపల రామచంద్రారెడ్డి, మేడి రామలింగం, అంబేద్కర్ యువజన సంఘం, విగ్రహ ఏర్పాటు కమిటీ సభ్యులు మేడి రవీందర్, మేడి క్రిష్ణ, మేడి నర్సింహ, మేడి ఆంజనేయులు, మేడి స్వామి, చింతల మల్లేశం, వెంకటేష్, మేడి యాదయ్య, మహిళాకాంగ్రెస్ మండల అధ్యక్షురాలు గాదె శోభారాణి, పూస బాలనర్సింహ, బద్దుల ఉమారమేష్, మద్దెపురి ఐలయ్య, కోడి పాండు, డాక్టర్ నకిరేకంటి అశోక్, గోగు హరిప్రసాద్, కూనూరు శ్రీనివాస్, మల్లేశం పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో పాడి గేదె మృతి

గుండాల : విద్యుదాఘాతంతో పాడి గేదె మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని వంగాలలో ఆదివారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన రైతు ఉమాల్ రెడ్డి బుషీందర్‌కు చెందిన పాడి గేదెను తన వ్యవసాయ బావి వద్ద మేపుతుండగా సమీపంలో ఉన్న విద్యుత్ తీగలు గేదె అక్కడిక్కడే మృతి చెందింది. పాడి గేదె విలువ రూ. 60వేలు ఉంటుందని బాధిత రైతు వాపోయాడు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరాడు.

టార్పాలిన్ల పంపిణీ

అడ్డగూడూరు : మండల కేంద్రానికి చెందిన సుత్తోజు వీరాచారి, మండలంలోని చౌల్లరామరం గ్రామానికి చెందిన బాకీ చంద్రమ్మలకు ఆదివారం రెడ్ క్రాస్ యాదాద్రి జిల్లా డైరెక్టర్ కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి టార్పాలిన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అంజయ్య, తోట కృష్ణా రెడ్డి , తోట భాస్కర్ రెడ్డి, మందుల కిరణ్ పాల్గొన్నారు.

సమాజ నిర్దేశకులు ఉపాధ్యాయులు : ప్రభుత్వ విప్



ప్రధానోపాధ్యాయుడు యాస పద్మారెడ్డి దంపతులను సన్మానిస్తున్న బీర్ల ఐలయ్య

ఆత్మకూరు(ఎం): సమాజ నిర్దేశకులు ఉపాధ్యాయులని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని పీఆర్‌టీయూ టీఎస్ ఆధ్వర్యంలో జరిగిన మొరిపిరాల ప్రాథమికోన్నత పాఠశాల ప్రదానోపాధ్యాయుడు యాస పద్మారెడ్డి ఉద్యోగ విరమణ అభినందన సన్మానోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అనంతరం ఉద్యోగ విరమణ చేసిన యాస పద్మారెడ్డి దంపతులను ఘనంగా సన్మానించారు. పీ ఆర్‌టీయూ టీఎస్ మజ్జిగ లక్ష్మణ్ అధ్యక్షతన వహించిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ , ఎంపీపీ తండ మంగమ్మ, జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్‌రెడ్డి , ఎంపీటీసీ యాస కవితాఇంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, ముద్దసాని జయమ్మ, రాంమోహన్‌రావు, వెంకటయ్య, హెచ్‌ఎంలు కొత్త మహదేవ రెడ్డి, టి. గోపాల్‌రెడ్డి, యాదిరెడ్డి, యాస లక్ష్మారెడ్డి, ఎల్లంల సంజీవరెడ్డి, జి. వెంకటేశ్వర్లు, జెట్ట రవీందర్, నర్సయ్య, అవిలుమల్లు పాల్గొన్నారు.

పాల సంఘం చైర్మన్, డైరెక్టర్లకు సన్మానం

పల్లెపహడ్ పాల సంఘం చైర్మన్‌గా ఎన్నికైన పోకల భిక్షపతి, డైరెక్టర్‌లుగా ఎన్నికైన పాలేటి వెంకటేశం, అల్లంశెట్టి వెంకటేశంను ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సన్మానించారు. ఈ కార్యక్రమంలో యాదగిరి, మాజీ సర్పంచ్ వెంకటేశ్వరు పాల్గొన్నారు.

హక్కుల కోసం పోరాడాలి

గుండాల : గౌడ హక్కుల కోసం పోరాడాలని గౌడ జన హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఎలుకట్టి విజయ్ కుమార్ అన్నారు. ఆదివారం మండలంలోని రామారంలో గౌడ జన హక్కుల సమితి జిల్లా అధ్యక్షుడు తీగల రంగన్న ఆధ్వర్యంలో నిర్వహించిన ఆ సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం నూతనంగా జిల్లా అధ్యక్షుడిగా నియమి తులైన తీగల రంగన్నను గౌడ సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సూదగా ని రామచంద్రయ్య, భిక్షపతి, రమేష్, నాగరా జు, సతీష్, పురుషోత్తం, శ్రీశైలం, శ్రీను పాల్గొన్నారు.

కాలనీ అభివృద్ధికి కృషి చేస్తా

భువనగిరి : పట్టణంలోని స్రిగ్ధా కాలనీ అభివృద్ధికి కృషి చేస్తానని కౌన్సిలర్ జిట్టా వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. అదివారం కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కాలనీని పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలన్నారు. కాలనీ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో కాలనీ సెక్రటరీ రఘుపతి, ఉపాధ్యక్షుడు రాజయ్య, బాలాజీ, ఉమా, యాదయ్య, ఉపేందర్, జ్యోతి పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి నిరంతర పోరాటం



రామన్నపేట : సమావేశంలో మాట్లాడుతున్న జాన్‌వెస్లీ

రామన్నపేట : ప్రజా సమస్యల పరిష్కారానికి సీపీఎం నిరంతరం పోరాడుతుందని ఆపార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జాన్‌వెస్లీ, జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ అన్నారు. ఆదివారం సిరిపురం గ్రామంలో ఏర్పాటు చేసిన మండలస్థాయి రాజకీయ శిక్షణా తరగతులకు వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ సమస్యలను అధ్యయనం చేయాలని సూచించారు. పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగట్టాలని పిలుపునిచ్చారు. ప్రజల మధ్య మత విద్వేషాలను సృష్టించి బీజేపీ మూడోసారి అధికారంలోకి వచ్చిందన్నారు. సింగరేణి, విశాఖ స్టీలు పరిశ్రమలను కార్పొరేట్లకు ధారాదత్తం చేయడానికి కుట్ర చేస్తుందని ఆరోపించారు. జూలై 1 నుంచి 15వ తేదీ వరకు గ్రామాల్లో స్థానిక సమస్యలపై పోరుయాత్రను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మేక అశోక్‌రెడ్డి, జెల్లెల పెంటయ్య, బొడ్డుపల్లి వెంకటేశం, బడుగు రమేష్, వనం ఉపేందర్, గడ్డం వెంకటేశం, బల్గూరి అంజయ్య, అంబటి మల్లారెడ్డి, కందుల మల్లారెడ్డి, అంబటి సురేందర్‌రెడ్డి, మిర్యాల భాస్కర్, మృత్యుంజయ్, భాస్కర్, వెంకటేశం, గణేష్, రమేష్ పాల్గొన్నారు.

పోరుబాటను జయప్రదం చేయాలి

మోటకొండూర్: సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించనున్న పల్లెపల్లెన పోరుబాట కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కల్లూరి మల్లేశం పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటినుంచి 15వ తేదీ వరకు పోరుబాట నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజా సమస్యలను వెలికితీసి పల్లెల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి జయరాములు, బోగ రమేష్, రోమన్, బందెల పోచయ్య, మహేందర్, అనిల్ ఉన్నారు.

మన్ కీ బాత్‌ను వీక్షించిన బీజేపీ నాయకులు



చౌటుప్పల్ : మన్ కీ బాత్ వీక్షిస్తున్న బీజేపీ నాయకులు

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ మన్‌కీ బాత్ కార్యక్రమాన్ని ఆదివారం బీజేపీ నా యకులు వీక్షించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్, మునుగోడు ఇన్‌చార్జ్ దూడల భిక్షంగౌడ్, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ పోలోజు శ్రీధర్‌బాబు, పట్టణ అధ్యక్షుడు కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, ముత్యాల భూపాల్‌రెడ్డి, సురేందర్ రెడ్డి, ఊడుగు వెంకటేశం, వనం ధనుంజయ్య, వెంకటేశం, దామోదర్‌రెడ్డి, బాతరాజు ప్రవీణ్, పర్నె రవీందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, గణేష్, లింగస్వామి, శివశంకర్, కృష్ణ, పాండు, పాండు పాల్గొన్నారు.

అడ్డగూడూరు : ప్రధాని మోదీ మన్ కీ బాత్ ఎపిసోడ్‌ను ఆదివారం మండల కేంద్రంలోని 58 వ బూత్‌లో బీజేపీ సెంబ్లీ కో కన్వీనర్ కూరాకుల వెంకటేశ్వరావు ,మండల అధ్యక్షుడు ననుబోతు సైదులు ఆధ్వర్యంలో వీక్షించారు. ఈ కార్యక్రమంలో దేశబోయిన నాగారాజు, నర్సింహ, సుత్తోజు నవీన్, ఏనుగు బాలరాజు, మాదగిరి, గణేష్ పాల్గొన్నారు.

బీబీనగర్ : ప్రధాని మోదీ మన్ కీ బాత్ ఎపిసోడ్‌ను మండలంలోని గూడూరు గ్రామంలో ఆదివారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గూడూరు నారాయణ రెడ్డి ఆధర్యంలో పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు వీక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కనగోని సత్యం, బోయపల్లి నర్సింహరెడ్డి, గోపాల్‌రెడ్డి, శ్రవన్ కుమార్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

పలువురికి ఆర్థికసాయం

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని సుందరయ్య కాలనీకి చెందిన పంగ వెంకటయ్య ఇటీవల మృతి చెందాడు. మన మోత్కూరు వాట్సాప్ గ్రూపు ద్వారా సమకూర్చిన రూ.26 వేలను ఆదివారం మృతుడి భార్య మంగమ్మకు వాట్సాప్ గ్రూపు సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో దబ్బెటి సోంబాబు గౌడ్, కారుపోతుల వెంకన్న, కోమటి మత్స్యగిరి, పిట్టల బాలయ్య, బండారు ప్రసాద్, కౌన్సిలర్ కూరెళ్ల కుమార్, అవిశెట్టి స్వామి, ప్రకాష్‌రెడ్డి, శ్రావణ్, నల్ల మధు, శ్రీనివాస్, నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు పరిధిలోని బుజిలాపురం గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన వికలాంగుడైన వేముల శ్రీను అనారోగ్యంతో మృతి చెందాడు. సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా కార్యవర్గ సభ్యుడు కోక భిక్షం ఆదివారం శ్రీను మృత దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆకుల పెద్ద రవి, అంజయ్య, బుచ్చిరాములు, నర్సయ్య, కన్యవాసు, చిన్న రవి, సోమయ్య, వెంకన్న పాల్గొన్నారు.

రామన్నపేట : అనారోగ్యంతో బాధపడుతున్న బోగారం గ్రామానికి చెందిన దుబ్బాక ప్రసాద్‌కు కొండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా(కానా)ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం రూ.10వేల ఆర్థికసాయం అందజేవారు. కార్యక్రమంలో అంతటి స్వామి, పాండు, రామక్రిష్ణ, మహేష్, బాలరాజు, సాయి కుమార్, మల్లేశం పాల్గొన్నారు.

వలిగొండ : అనారోగ్యంతో బాధపడుతున్న మండలంలోని రెడ్లరేపాకకు చెందిన పొన్నం పరమేష్, జువ్వగాని మధులకు ఆదివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు గుర్రం లక్ష్మారెడ్డి సౌజన్యంతో ఒక్కొక్క కుటుంబానికి రూ. 5 వేల విలువగల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో మల్లేష్,కందుల శీను, మహేష్, యాదయ్య,జువ్వగాని నారాయణ, మహేష్, బాలరాజు పాల్గొన్నారు.

పాల సంఘం చైర్మన్లు, డైరెక్టర్ల ఎన్నిక



యాదగిరిగుట్ట రూరల్ : చొల్లేరు పాల సంఘం చైర్మన్‌ను సన్మానిస్తున్న రైతులు

భువనగిరి రూరల్ : మండలంలోని బస్వాపురం పాల సంఘం చైర్మన్‌గా కస్తూరి పాండు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి పి.సోమన్న ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. డైరెక్టర్లుగా రాంపల్లి గణేష్, ఉడుత లక్ష్మిలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో రాసాల నరేష్, మచ్చ మధు, కృష్ణ, చంద్రయ్య, రాసాల చిత్తారి, సుశీల పాల్గొన్నారు.

పాల సంఘం చైర్మన్ ఎన్నిక

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని చొల్లేరు గ్రామంలో పాల ఉత్పత్తి దారుల సహాయ సహకార సంఘం చైర్మన్‌గా గవ్వల సిద్దులు ఆదివారం ఎన్నికయ్యారు. డైరెక్టర్లుగా దడిగె విజిత, జెట్ట కావ్యలను ఎన్నుకున్నారు. అనంతరం చైర్మన్‌ను ఘనంగా రైతులు సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్నం శ్రీను, రైతులు పాల్గొన్నారు.

మోటకొండూర్: మండలంలోని నాంచారిపేట గ్రామ పాలసంఘం ఎన్నికలను ఆదివారం నిర్వహించారు. చైర్మన్‌గా పైళ్ల సుదర్శన్‌రెడ్డి డైరెక్టర్లుగా ఏనుగు శ్రీనివాస్‌రెడ్డి, సామ శ్రీనివాస్‌రెడ్డి, గంధమల్ల ఇస్తారి, బచ్చ గణేష్, సామ మల్లారెడ్డి, పైళ్ల దయాకర్‌రెడ్డి, మునుగు పుల్లారెడ్డి, నల్ల యాదయ్యలు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఇనుగంటి సత్యనారాయణశర్మ, వినోదసుధాకర్‌రెడ్డి, విఠల్ రెడ్డి, దయాకర్‌రెడ్డి, పర్వతాలు పాల్గొన్నారు.

మొగిలిపాక పాల సంఘం చైర్మన్‌గా భిక్షపతి

వలిగొండ : మండలంలోని మొగిలిపాకలో నల్లగొండ రంగారెడ్డి పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం ఎన్నికలను ఆదివారం నిర్వహించారు. చైర్మన్‌గా భీమనబోయిన భిక్షపతి, డైరెక్టర్‌గా గుండాల రమేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సుంకిశాల పాల సంఘం చైర్మన్‌గా తుమ్మల సత్యనారాయణ రెడ్డిని, డైరెక్టర్లు గా పోలేపెల్లి భిక్షపతి, ఇంజమూరి రమేష్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ముద్దసాని కిరణ్ రెడ్డి, పైళ్ల రాజవర్ధన్ రెడ్డి, చెరుకు శివయ్య, నర్సింహా, భిక్షపతి, విష్ణు, గోపాల్, సత్తయ్య, ఈతాప రాములు, మొగిలిపాక నర్సింహా, మెట్టు కొండల్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, స్వామి, బాలకృష్ణ, పరమేష్ పాల్గొన్నారు.

సిరిపురం పాలసంఘం చైర్మన్‌గా ఉపేందర్

రామన్నపేట : మండలంలోని సిరిపురం పాలసంఘం ఎన్నికను ఆదివారం ఎన్నుకున్నారు. చైర్మన్‌గా బల్గూరి ఉపేందర్‌ను ఎన్నుకున్నారు. చైర్మన్‌ను రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్‌రెడ్డి, ఎంపీటీసీ బడుగు రమేష్, మల్లారెడ్డి అభినందించారు.

రాజాపేట : మండలంలోని చల్లూరు పాల, పాముకుంట గ్రామాల పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం ఎన్నికలను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా చల్లూరు పాల సంఘం అధ్యక్షుడిగా ఉచ్చంతల భూపాల్‌ను ఏక్రగ్రీవంగా ఎన్నుకున్నారు. పాముకుంట పాల సంఘం చైర్మన్‌గా రంగ పాండురగం గౌడ్ ఎన్నికయ్యారు. నూతన డైరెక్టర్లుగా రాపోలు అంజిరెడ్డి ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో గోవర్ధన్‌రెడ్డి, బాలనర్సయ్య, శ్రీరాములు, రామకృష్ణ, యాదగిరిరెడ్డి పాల్గొన్నారు.

పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు సన్మానం



ఉద్యోగులను సన్మానించి మాట్లాడుతున్న ఆలయ ఈఓ భాస్కర్ రావు

యాదగిరిగుట్ట : పదవీ విరమణ పొందిన యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థాన ఉద్యోగులు సహాయ పాచకులు ఎస్వీఐ మురళి, సముద్రాల శ్రీనివాసులు, తోటమాటి చుక్కల పెంటయ్య, స్వీపర్ వీరమ్మలను ఆదివారం ఈఓ భాస్కర్ రావు సన్మానించారు. లడ్డూ ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు గజవెల్లి రమేష్‌బాబు, డీఈఓ భాస్కర్‌శర్మ, అర్చకులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

తుంగతుర్తి : మండల పరిధిలోని బండరామారం గ్రామానికి చెందిన ఆకారపు రమేష్ కుమారుడు ఆకారపు సుదర్శన్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మందుల సామేల్ ఆదివారం మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యుల్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్నయాదవ్, రమేష్, సైదులు, పొడేటి యాదగిరి, ఆకారపు రాములు తదితరులు పాల్గొన్నారు.